AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.27/2021/SP/TS** **Date: 19-04-2021**

ఆత్మీయ సాయి సోదర సోదరీ మణులకు,

ఆత్మీయ సాయిరాం!

మన హృదయ నివాసి, ప్రియాతి ప్రియమైన స్వామివారు తమ దివ్య అవతార ఉద్యమంలో "విశ్వ మానవాళిని సంస్కరించి దివ్యత్వం వైపుకు నడిపించడం" అను మహోత్కృష్ట కార్యక్రమాన్ని ఆచరణ పూర్వకంగా ఆవిష్కరించిన వైనం "న భూతో న భవిష్యతి" అని చెప్పవచ్చు.

అట్టి సాయి పరమాత్ముని దివ్య ఆరాధనా దినోత్సవం సందర్భంగా స్వామివారి దివ్య వైభవాన్ని స్మరించుకుంటూ, నిరంతర నామస్మరణతో గడపడం మన కర్తవ్యం.

నిరాకార నిర్గుణ పరబ్రహ్మ అయిన మన స్వామి మన కోసం సగుణ సాకారరూపం దాల్చి, మనకు దర్శన, స్పర్శన, సంభాషణా భాగ్యములను అనుగ్రహించడమే కాకుండా, శ్రీ సత్యసాయి సేవా సంస్థలలో నిస్వార్థమైన సేవలను భగవన్నామము స్మరిస్తూ చేసుకొనే మహద్భాగ్యం అనుగ్రహించారు.

ఈ ఏప్రిల్ 24 స్వామివారి ఆరాధనా దినోత్సవం నాడు ప్రకృతిలోని అణువణువులో విశ్వ వ్యాప్తమై అనంతకోటి తేజోరాశిగా సమస్తము తానై ప్రకాశిస్తూ ఉన్న శ్రీ సత్యసాయి పరమాత్ముణ్ణి కృతజ్ఞతా పూర్వకంగా తప్పకుండా ఆరాధించి తరించవలసిన సమయం.

అయితే, ఈ సారి నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా, జిల్లా అధ్యక్షులు / కార్య నిర్వాహక అధ్యక్షులు / సమితి కన్వీనర్లు సూచించిన సభ్యులు (అతి పరిమిత సంఖ్యలో) మందిరములో / సమితిలో / భజన మండలిలో (మిగిలిన వారందరము ఇంటివద్దనే ఉండి కుటుంబ సభ్యులతో) చేయదగిన కార్యక్రమము ఈ క్రింద ఇవ్వబడినవిధంగా అత్యంత శ్రద్ధాభక్తులతో అన్ని కార్యక్రమములు నిర్వహించుకొని జన్మ సార్థకం చేసుకుందాం.

# శ్రీ సత్యసాయి ఆరాధన దినోత్సవం - కార్యక్రమ వివరములు

(తేది: 24-04-2021 - శనివారము)

1. ఉదయం 5 గంటలకు : 21 సార్లు ఓంకారము, సుప్రభాతం, వ్యక్తిగత ప్రార్థనలు, ధ్యానం
   (మొత్తం షుమారు 30 నుండి 45 నిమిషాలు)
2. ఉదయం 9.30లకు : కుటుంబ సభ్యులతో కలిసి అరగంట భజన.
3. ఉ.10 గంటల నుండి 11.30 వరకు : తండులార్చనతో శ్రీ సత్యసాయి సహస్ర నామార్చన.
   (ఉపయోగించిన బియ్యమును నారాయణ సేవలో వినియోగించవలెను)
4. ఉ.11.30 నుండి 12.00 వరకు : వేద గాయత్రీ మంత్ర పఠనం.
5. సాయకాలము 6.30లకు : కుటుంబ సభ్యులతో కలిసి అరగంట భజన.
6. రాత్రి 9 గంటల నుండి 15 నిమిషములు సాయి గాయత్రీ మంత్ర పఠనం.

తదనంతరం మానవాకారంలో అవతరించి మార్గనిర్దేశనం చేసిన / చేస్తున్న భగవాన్ బాబావారికి కృతజ్ఞతా పూర్వకంగా శతకోటి నమస్కారములు మనసులో సమర్పించుకొనుట. "కోరికలపై అదుపు" పాటిస్తూ స్వామి మెచ్చే విధంగా జీవనం గడిపేలా అనుగ్రహించమని స్వామిని ప్రార్థించుట. తల్లిదండ్రులకు, స్వామికి నమస్కరించి నిద్రకు ఉపక్రమించుట.

ప్రేమతో,

సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావ్